


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 04, మే 2024 పేజీలు: 04


# మానుకోట గడ్డపై కాంగ్రెస్ గెలుపు పక్కా!

## బలరాం నాయక్‌కే విజయావకాశాలు ఎక్కువ



ప్రచారంలో దూసుకెళ్తున్న బలరాం నాయక్..

కాంగ్రెస్ జెండాకే మానుకోట ఓటర్ల మద్దతు..

హస్తానికి తగ్గని క్రేజ్..



మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 03:

**రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో** ఉంటే ఎంపీ ఎన్నికల్లో ఆ పార్టీకే మానుకోట ఓటర్లు పట్టం కడుతున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్1957లో జనరల్ ఎంపీ సీటుగా ఆవిర్భవించింది. నాటి నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే అదే పార్టీ నుంచి ఎంపీని గెలిపిస్తున్నారు. మహబూబాబాద్ జనరల్ సీటుగా ఉన్న 1957, 62లో కాంగ్రెస్ అభ్యర్థి ఈఎం రావు వరుసగా రెండుసార్లు గెలిచారు. 1965 ఉప ఎన్నికలో కాంగ్రెస్ నుంచే ఆర్.సురేందర్ రెడ్డి విజయం సాధించారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో మహబూబాబాద్ ఎస్టీ రిజర్వుడ్‌గా మారింది. మిగతా 2లో..

# తూటాల బాట

## ఈటెల మాటలు



తెలంగాణ ఉద్యమ క్రియాశీల నేత

మచ్చలేని నేత.. కమ్యూనిజం భావజాల నేపథ్యం..

పోరాటపటిమ.. కేసీఆర్‌ను ఎదురించిన

బీసీ బిడ్డ ఈటెల రాజేందర్..



హైదరాబాద్ స్టేట్‌బ్యూరో, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 03:

**ఈటెల రాజేందర్ చూపుకు** చిన్న... ఆలోచనలో మిన్న.ప్రజల కోసం కొట్లాడే నైజం.. ప్రజా శ్రేయస్సే ఆయన లక్ష్యం...రాజీలేని పోరాటం ఆయన చిరునామ. విద్యార్థి దశ నుండే పోరాట నేపథ్యం కల్గిన వ్యక్తి.అప్పట్లో విద్యార్థి ఉద్యమాల్లో మొన్న మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో చురుకైన పాత్ర పోశించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనో కెరటం.. ఉద్యమకాలంలో ఎందరో విద్యార్థులకు, యువతకు వెన్నుదన్నుగా నిలిచారు. కమ్యూనిజం నేపథ్యం కల్గిన రాజేందర్ ప్రత్యేక తెలంగాణ మిగతా 2లో..

# మానుకోట గడ్డపై కాంగ్రెస్ గెలుపు పక్కా!









(మొదటిపేజీ తరువాయి..)

ఎస్టీగా మారిన తర్వాత 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ గెలుపొంది కేంద్ర మంత్రిగా పని చేశారు. ఆ టైంలో కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో ఆ పార్టీ అభ్యర్థికే విజయావకాశాలు ఉన్నాయని రాజకీయ నాయకులు ఓటర్లు అభిప్రాయపడ్తున్నారు.

**భారీ మెజారిటీపై బలరాంనాయక్..**

గత అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ములుగు, నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్, పినపాక, భద్రాచలం, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విజయం సాధించారు. దీంతో ఆ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్ సుమారు 2లక్షలకు పైగా మెజారిటీ వస్తుందనే ధీమాతో ఉన్నారు. బలరాం నాయక్‌గతంలో కేంద్ర మంత్రిగా పనిచేయడం ఆయనకు అదనపు బలం. ప్రజలకు అందుబాటులో ఉండే ఆయనకు ఆపదలో ఆదుకుంటారనే పేరుంది. కేంద్ర మంత్రిగా ఉన్న టైంలో 365 నేషనల్ హైవే ఏర్పాటు, శాతవాహన రైల్వే హాల్టింగ్, కురవిలో ఏకలవ్య విద్యాలయ నిర్మాణం, తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ మధ్య గోదావరిపై వంతెన సాంక్షన్ చేయించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్తున్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తనకు మంత్రి పదవికూడా వచ్చే అవకాశముందని ఆయన సన్నిహితులు చెప్తున్నారు.

# ఈటెల మాటలు తూటాల బాట

(మొదటిపేజీ తరువాయి..)

రాష్ట్ర సాధనలో ప్రత్యేకతను చాటుకున్నాడు.తెలంగాణ రాష్ట్రం సిద్దించే వరకు రాజీలేని పోరాటం చేసిన వాళ్లలో ఈటెల రాజేందర్ కూడ ఒకరని చెప్పవచ్చు.టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి అనగా 2003లో టీఆర్ఎస్‌లో చేరారు.2004 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో కమలాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభ సభ్యునిగా ఎన్నికయ్యారు . ప్రస్తుత ఎమ్మెల్యే ముద్దసాని దామోదర్ రెడ్డిపై ఆయన విజయం సాధించారు . ఆయన ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో టీఆర్ఎస్‌ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు . 2008లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి తిరిగి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లో కమలాపూర్ నియోజకవర్గం హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కలిపారు. ఆయన 2009 ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో హుజూరాబాద్ నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలుపొందారు. ఆ పార్టీలో కీలకంగా పనిచేశాడు.వైద్య, ఆరోగ్యశాఖల మంత్రిగా కూడ పనిచేసి ఆ పదవులకే వన్నెతెచ్చాడు.అయితే పార్టీలో ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేక అధిష్టానం పార్టీనుండి తొలగించినట్లు రాజేందర్ పలుమార్లు ప్రెస్‌మీట్లు ఆరోపించారు.

అయితే కేసీఆర్‌కు అదరక,బెదరక ఎదురు నిలిచాడు. ఆ సమయంలో ఈటల రాజేందర్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రజలు, మేధావులు, వివిధ పార్టీలు మద్దతి, సానుభూతి ప్రకటించారు. అనంతరం బీజేపీలో చేరాడు.2010లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో గతంలో కన్నా అధిక మెజార్టీతో గెలుపొందాడు. ఈటెల రాజేందర్1964 మార్చి 20న తెలంగాణలోని హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో ముదిరాజు కుటుంబంలో జన్మించారు. చదివాడు. 1984లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలలో బీఎస్సీ చదివి పట్టపొందాడు . జమునను కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు,ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. 2023లో జరిగి అసెంబ్లీ ఎన్నికల్లో మెడిచర్ల, హుజురాబాద్ నియోజకవర్గాల్లో పోటీ చేసి స్వల్ప మెజార్టీలో ఓటమిని చవిచేశారు. ఆయన కరిష్మ ఉన్ననేత కాబట్టి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా బరిలో నిలిచి విరమమెరుగకుండ ప్రచారం హెూరెత్తిస్తున్నాడు. నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లిన ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.మండె ఎండలను లెక్కచేయకుండా కమలం తమ్ముళ్లు కాషాయ జెండాతో ప్రతి గడపను తడుతున్నారు. మరో పక్కా జాతీయ నేతలు వచ్చి సభలు ఏర్పాటు చేసి కార్యకర్తలో జోష్‌ను పెంచుతున్నారు.ఈటెల రాజేందర్ తెలంగాణ ఉద్యమ కాలం నుండి ప్రజలకు సుపరిచితులు, ఆయన చేసినపోరాటం, బీఆర్ఎస్ పార్టీలో ఎదరుకున్న సవాళ్లు ఇక్కడి ప్రజలకు బాగా తెలుసు అందుకే ఆయనకు ఇక్కడి ప్రజలు సానుభూతి ప్రకటిస్తున్నారు. మరో పక్కా అవినీతికి తావులేకుండ పాలిస్తున్న బీజేపీ సర్కార్ పనితీరును కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.ఈటెల రాజేందర్ నాయకత్వాన్ని నరేంద్ర మోదీ పాలన తీరును కోరుకుంటున్నట్లు పలువురు భావిస్తున్నారు.అన్ని విధాలుగా అనుకూల పవనాలు వీస్తున్న నేపథ్యంలో ఈటెల రాజేందర్ గెలిచేందుకు అవకాశాలు మెండుగ ఉన్నట్లు తెలుస్తోంది.







# తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం జరిగింది

- తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసెంబ్లీలో జై తెలంగాణ నినాదం చేసిన బోర్గి సంజీవ్
- కంటోన్మెంట్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా సేవ చేయడానికి వస్తున్న ఆశీర్వదించండి
- అమరవీరుల ఆశయ సాధనకై కృషి చేస్తున్న తనకు బాసటగా నిలబండి

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

తెలంగాణ రాష్ట్ర సాధనకై తన పోలీసు ఉద్యోగాన్ని ఉద్యమానికి అంకితం చేశానని, సికింద్రాబాద్



కంటోన్మెంట్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనను ఆశీర్వదించాలని యం. బోర్గి సంజీవ్ ప్రజలను కోరారు. గురువారం నాడు నియోజకవర్గంలోని న్యూ బోయిన్ పల్లిలో, పేరుకు మహేందర్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల



ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవ్ మాట్లాడుతూ... నాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోలీసు యూనిఫాంలో అసెంబ్లీలో జై తెలంగాణ నినాదం వినిపించానని, నేడు ప్రజల గొంతుకనై ప్రజల కష్టాలను అసెంబ్లీలో ప్రశ్నిస్తానని చెప్పారు. 2016లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు తనను సర్వీసుల నుంచి, కెసిఆర్ ప్రభుత్వం తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం పోరాటం చేస్తే ఇంకా ఉన్నతమైన పదవులు వస్తాయని ఆశతో ఉద్యమాన్ని ఉధృతంగా చేశామని, కానీ కెసిఆర్ ప్రభుత్వ ఉద్యమకారులను వారి ఆశలను విస్మరించిందని తెలిపారు. నిజాయితీగా పనిచేసే తెలంగాణ ఉద్యమ నాయకుడిని కంటోన్మెంట్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా మి ముందుకు వస్తున్నాను, ప్రజలందరు తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. తనదైన శైలిలో నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. తను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని మీ వంతుగా పది రూపాయలైనా సరే ఆర్థికంగా సహాయం చేసి నన్ను ముందుకు నడిపిస్తారని కోరుతూ, 6305571634 నెంబర్ కు మీ యొక్క ఆర్థిక సహాయాన్ని అందించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పేరుక మహేందర్, కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# సునీత మహేందర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు

- మల్కాజ్గిరి అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ జెండా ఎగరాలి
- నాచారం కాంగ్రెస్ 6వ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్‌గౌడ్

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:

ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుమూల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నికల ఇన్చార్జి రఘుపతి రెడ్డి, నాచారం కాంగ్రెస్ పార్టీ 6వ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో భాగంగా నాచారం డివిజన్ పరిధిలో ఉన్న భవాని నగర్ శ్రీ సాయి కాలనీ వి ఎస్ టి కాలనీలో ప్రచారం చేస్తూ గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మల్కాజ్గిరి అభివృద్ధి చెందాలంటే మన అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలి బిజెపి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు చెప్పే మోసపూరితమైన మాటలు మల్కాజ్గిరి ప్రజలు నమ్మరని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి ఎంపీగా లక్ష్మారెడ్డి గెలుస్తారు

- గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ గారడీ..
- రామంతాపూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:



ఉప్పల్ నియోజకవర్గంలోని పాత రామంతాపూర్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకు రామంతపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎండి ముస్తాక్ ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు అనంతరం ఎండి ముస్తక్ మాట్లాడుతూ గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ గారడి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నీటి మీద రాతలని అదేవిధంగా బిజెపి పార్టీ చేసిన



మోసాలను ప్రజలకు వివరించారు మల్కాజ్గిరి ప్రజల బాధలు కష్టాలు తీరాలంటే కారు గుర్తుకే ఓటు వేసి రాగిడి లక్ష్మిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంట్ కి పంపవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేష్, రవి, ఎండి సిద్ధిక్, ఎండి రబ్బాని, చింటూ, ఎండి హనీప్, మహేష్, సాయి, శివ, సురేష్, ఆది కిషోర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఆయిల్ ఫామ్ తోటలను కాపాడుకోవాలి

- మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి
- జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు. మరియన్న

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 03:

శుక్రవారం మహబూబాబాద్ జిల్లా లో పలు ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు. మరియన్న సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ రైతులకు వేసవి యాజమాన్యం, కలుపు యాజమాన్యం, గ్రీన్ మ్యాన్యుర్ (పచ్చి రొట్ట ఎరువులు),అంతర్ పంటల గురించి, ఎరువుల వాడకం గురించి రైతుకు పలు సాంకేతిక సలహాలు సూచనలు చేశారు. అలాగే నూతన రైతులు పంట మార్పిడి చేసి, మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, మల్బరీ తోటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారి నాగరాజు, రైతులు ప్రతాపనేని. పుల్లయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.







# దళిత ఆడబిడ్డపై పగబట్టిన కాంగ్రెస్‌కు శాస్తి తప్పదు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గెలుపు ఖాయం
- దళిత ఆడబిడ్డపై కాంగ్రెస్ కక్ష గట్టింది
- ఓటమి భయంతోనే కాంగ్రెస్ డ్రామాలు
- అందుకే బీఆర్ఎస్ నేతలను బలవంతంగా చేర్చుకుంటున్నారు



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

కంటోన్మెంట్ అభివృద్ధే బీఆర్ఎస్ ఎజెండా అని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గ ఎన్నికల ప్రచార సరళిపై బీఆర్ఎస్ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఎజెండా లేదని, కండువాలు మార్చడమే ఆ పార్టీ ఎజెండా అని రావుల శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ కు లీడర్లు, క్యాడర్ లేదని.. అందుకే బీఆర్ఎస్ నేతల ఇళ్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారని ధ్వజమెత్తారు. చివరకు కాంగ్రెస్ అభ్యర్థి కూడా ఇతర పార్టీల నుంచి దిగుమతి అయ్యా రని చురకలంటించారు. బీఆర్ఎస్ నేతలను ప్రలోభా లకు గురిచేస్తూ, వినకుంటే బెదిరిస్తూ బలవంతంగా కాంగ్రెస్ లో చేర్చుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే హస్తం నేతలు ఇలాంటి డ్రామాలా డుతున్నారని తేల్చిచెప్పారు. దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎవరెన్ని మాయమాటలు చెప్పినా కంటోన్మెం ట్ ప్రజలు అంతా గమనిస్తున్నారని.. కాంగ్రెస్ కు తగిన శాస్తి తప్పదని తేల్చిచెప్పారు. ఆడబిడ్డను గెలిపించుకు నేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత గెలుపు ఖాయమని, తేలాల్సింది మెజార్టీయేనని రావుల శ్రీధర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఏడాదికాలంలో తండ్రిని, చెల్లిని కోల్పో యిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదితకు అందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. నివేదితను ఏకగ్రీవంగా గెలిపించుకోవాల్సింది పోయి%ా% బలవంతంగా బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ చేర్చుకుంటోందని ధ్వజమెత్తారు. సొంత ఇల్లు కూడా లేని సాయన్న కుటుంబానికే ప్రజలంతా సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని గుర్తుచేశారు. నివేదిత గెలుపు.. కంటోన్మెంట్ అభివృద్ధికి మలుపు అని రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి, మైనంపల్లి లాంటి నేతలు వ్యక్తిగతంగా కక్షగట్టి తనను ఓడించేందుకు కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచారంలో తనకు లభిస్తున్న అపూర్వ స్పందనను కాంగ్రెస్ నేతలు ఓర్వలేక పోతున్నారని ఆరోపించారు. దళిత ఆడబిడ్డనైన తనపై హస్తం నేతలు ఇంత కక్ష కట్టడం ఎందుకు అని ప్రశ్నించారు. 30 ఏళ్లు ప్రజలకు సేవ చేసిన సాయన్న బిడ్డను ఎందుకు వేధిస్తున్నారని నిలదీశారు. కష్టకాలంలో అండగా నిలవాల్సిన నేతలు ఇలా వ్యవహరించడమేంటని నివేదిత వాపోయారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని%ా% తనను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోక్ నాథ్, సీనియర్ నాయకులు టీఎన్ శ్రీనివాస్, ఆకుల హరి, నర్సింహా ముదిరాజ్ తో పాటు పలు వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళా నేతలు, సాయన్న అభిమానులు పాల్గొన్నారు.

## ఏడో వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారానికి అద్భుత స్పందన





**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న ప్రచారానికి అపూర్వ స్పం దన లభించిందాని, రాగిడి రజిని లక్ష్మారెడ్డి అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 7వ వార్డులో బోర్డు మాజీ సభ్యులు ప్యారా సాని భాగ్యశ్రీ శ్యామ్ కుమార్ లో ఆధ్వర్యం లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని లక్ష్మారెడ్డి హాజర య్యారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న, కంటోన్మెంట్ బో ర్డు మాజీ సభ్యురాలు భాగ్యశ్రీ శ్యాంకుమార్ లతో కలిసి నెహ్రూ సెంచ్యురీ కాలనీ, గన్ రాక్ బస్తీలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించి, ఓట్లను అభ్యర్థించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. జనం సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ప్రజల స్పందన చూస్తుంటే మల్కాజ్ గిరి ఎంపీ స్థానంతో పాటు కంటోన్మెంట్ లోనూ బీఆర్ఎస్ గెలుపు ఖాయమని రాగిడి రజిని లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. సాయన్న కుటుంబానికి ప్రజల్లో ఆదరణను చూస్తే నివేదితకు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తోనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కంటోన్మెంట్ కు కాంగ్రెస్ సర్కారు చేసిందేమీ లేదన్నారు. పథకాలన్నీ బంద్ చేసి, ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ అంటేనే పథకాల పార్టీ అని, ప్రజలందరి పార్టీ అని గుర్తుచేశారు. ఏడోవార్డులో అన్నిరకాలుగా అభివృద్ధి పనులు చేసిన ఘనత దివంగత ఎమ్మెల్యే సాయన్నదని వెల్లడించారు. దివంగత ఎమ్మెల్యేలు సాయన్న, లాస్యనందిత లాగే... తనను కూడా గెలిపించాలని నివేదిత కోరారు. తనను గెలిపిస్తే సాయన్నలాగే అనునిత్యం ప్రజలందరికీ అందుబాటులో ఉంటానన్నారు. కంటోన్మెంట్ ప్రజలంతా తనను సొంత కుటుంబసభ్యురాలిగా భావించి ఆశీర్వదించాలని నివేదిత విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో సీనియర్ నాయకులు శ్యాం కుమార్, కేబీ శంకర్ రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళా నేతలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ నలంద విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 03:**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి 10 జీపీఏ సాధించిన శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు నాగపురి హంసిక, దేవులపల్లి సిరి లను శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభినందించారు. వారికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పాఠశాలల్లో నాణ్యతా ప్రమాణాలు పెరిగా యని, తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు జాతీయస్థాయిలో రాణిస్తున్నారని పేర్కొన్నారు. తొర్రూ రు లాంటి గ్రామీణ ప్రాంతాల్లో కార్పోరేట్ స్థాయి విద్య అందడం ఆహ్వానించదగిందన్నారు. విద్యార్థుల ఎదుగుదలకు పదవ తరగతి కీలకమని, భవిష్యత్తులో పలు రంగాల్లో రాణించేందుకు పదవ తరగతి దోహదపడుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రతిష్టను నిలిపేలా విద్యార్థులు రాణించడం గర్వకారణమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయక త్వంలో పాఠశాల విద్యను బలోపేతం చేస్తామని తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటుకు చొరవ చూపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజిఎం చేతన్, ఎజీఎం రాజేశ్వర్ రెడ్డి, స్టేట్ అకాడమిక్ కోఆర్డినేటర్ జయరా జ్, పాఠశాల ప్రిన్సి పాల్ పాలడుగుల రవీందర్, జడ్‌పిసి శివ కోటేశ్వరరావు, ఎజెడ్ ఏసి శ్రీహరి, అకాడ మిక్ డిన్ డి. యాక న్న, ప్రైమరీ కోఆర్డినే టర్ అశ్విని, ప్రైమరీ ఇన్చార్జి పుష్ప, ప్రైమరీ ఇన్చార్జి శ్వేతా రెడ్డి పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లోకి పెబ్బేర్, శ్రీరంగాపూర్, పెద్దమందడి మండలాల నాయకులు..



**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి నేతృత్వంలో పెబ్బేర్, శ్రీరంగాపూర్, పెద్దమం దడి మండలాలకు చెందిన బడా నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం గాంధీ భవన్ కు వెళ్లి టిపిసిసి చేరికల కమిటీ మెంబర్ ఎం. కోదండ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. పెబ్బేరు కు చెందిన సింగిల్ విండో అధ్యక్షులు గౌని కోదండ రామిరెడ్డి, పెబ్బేర్ మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డిలతో పాటు సుమారు 1000 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ తెలిపారు. అనంతరం కోదండ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్ట పడి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐపిసి రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, వనపర్తి కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షులు, న్యాయవాది డి.కిర ణ్ కుమార్, రేవంత్ మిత్రమండలి జిల్లా అధ్యక్షులు గౌని వంశీధర్ రెడ్డి, నాయకులు ఐ. సత్యారెడ్డి, మొగిలి సత్యారెడ్డి, ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, రాములు యాదవ్, కారు పాకుల వెంకట రాములు యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, పెంటన్న యాదవ్, మోజర్ల మాజీ సర్పంచ్ గట్టు మన్యం తదితరులు పాల్గొన్నారు.